: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు
ఉపకులపతి (FAC)

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 29 | 17-04-2023 | పుటలు : 4


# మహోన్నత వ్యక్తి డా.అంబేద్కర్

**14.04.23 (మీడియాసెల్)**
ప్రపంచంలోని అన్ని దేశాలలో కొనియాడబడుతున్న మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. శుక్రవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం ఆవరణలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని విశ్వవిద్యాలయంలోని



అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్దే మన అభివృద్ధి అని గుర్తు చేసారు. అంబేద్కర్ సామాజిక అంశాలపై పోరాటం చేసినట్లు మనుష్యులంతా చెడుపై పోరాటం చేయాలన్నారు. ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధి సాకారం కావాలని, మానవుల మధ్య ఏ విధమైన వ్యత్యాసాలు ఉండకూడదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, డీన్ ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.కె.దీప్తి, సిఈ ఎస్.లింగారెడ్డి, డా.ఎం.గోపాలకృష్ణ, డా.టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

(ఏప్రిల్ 22 )

**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు!!**

- నన్నయవాణి

## 24న డిప్లమా ఇన్ కూచిపూడి ప్రవేశాలకు కౌన్సిలింగ్




**11.04.23 (మీడియాసెల్)**
ఈ నెల 24వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో డిప్లమా ఇన్ కూచిపూడి పార్ట్ టైం కోర్సుకు కౌన్సిలింగ్ జరుగుతుందని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ తెలిపారు. మంగళవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ విడుదల చేసి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో డిప్లమా ఇన్ కూచిపూడి పార్ట్ టైం కోర్సును ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏడాది కాలపరిమితితో 20 సీట్లతో అనుభవజ్ఞులైన అధ్యాపకురాలిచే డిప్లొమా కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్, డిప్లమా పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు మాత్రమే కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 18వ తేదీ వరకవరకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 24వ తేదీన డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ వారు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ 0883-256611 / 9912662500 నెంబర్లును సంప్రదించగలరు. ఫీజు తదితర వివరాల కొరకు యూనివర్సిటీ వెబ్ సైట్ www.aknu.edu.in ను సంప్రదించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ టేకి, డాన్స్ కోర్స్ కోఆర్డినేటర్, డా. కె. శ్రీరాజరాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపకులపతి ఉవాచ



తెలుగు కవిత్వానికి తీరుతెన్నులు ప్రవచించినఆదికవి నన్నయ భట్టారకులు.నిత్య సత్యవచనుడైన నన్నయ గారి పేరుతో విశ్వవిద్యాలయానికి నామకరణం జరిగింది.గోదావరి జిల్లాలప్రజల ఆకాంక్ష మేరకు, గోదావరి విశ్వవిద్యాలయ సాధనసమితి ఉద్యమ ఫలితంగా 2006 ఏప్రిల్ 22న నన్నయ పేరుమీదుగా విశ్వవిద్యాలయం ఏర్పాటయింది. నాటినుండి సౌకర్యాలను, కోర్సులను, విద్యా సేవలను అందిస్తూ విశేషమైన గుర్తింపులను సొంతం చేసుకుంటూ క్షణక్షణాభివృద్ధిని పొందుతోంది. బోధనబోధనేతర సిబ్బంది కృషి, విద్యార్థుల సహకారం విశేషమైనది. ప్రతి ఏటా ఏప్రిల్ 22 న మనం విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటాం.ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అందిస్తున్నాను.

- జి.వి.ఆర్. ప్రసాదరాజు




## ధరిత్రీ దినోత్సవం ఏప్రిల్ 22

ప్రకృతిః పంచభూతాని గ్రహా లోకాః స్వరాస్తథా!
దిశః కాలశ్చ సర్వేషాం సదా కుర్వంతు మంగలం!!

ప్రకృతిలోని పంచభూతాలు, అంతరిక్షం, గ్రహాలు ఈ విశ్వమంతటికి శుభం జరగాలని మన పూర్వీకులు నిత్య ప్రార్ధనలు చేసేవారు."సర్వేజనాః సుఖినోభవంతు" అని విశ్వః శ్రేయాన్ని కోరారు.మన పూర్వీకులు ఈ భూమిని తల్లిగా భావించారు.మనం కూడా ఆ మార్గంలోనే నడుద్దాం!!

-నన్నయవాణి

## సంపాదకీయం




# ఏప్రిల్ 22

అవునండి. విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం.2006 ఏప్రిల్ 22 న విశ్వవిద్యాలయం ప్రారంభమైంది. పదిహేడేళ్లవుతోంది. గోదావరి జిల్లాల ప్రజల అభీష్టం నెరవేరింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారు వ్యవస్థాపకులు. మంత్రివర్యులు జక్కంపూడి రామ్మోహనరావు గారికి రాజమహేంద్రవరంలోనే విశ్వవిద్యాలయం ఉండాలనే ఆశయం నెరవేరింది. గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితి కృషి ఫలించింది. చదువులతల్లి ఆశీస్సు లభించింది.

ఆదికవి నన్నయ విగ్రహప్రతిష్ఠ సాక్షిగా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న వందెకరాల వెలుగుబంద నేల మీద విశ్వవిద్యాలయం క్షణక్షణాభివృద్ధిని పొందుతోంది.

పరిపాలనా భవనాలు, విలువైన పుస్తకాలతో కేంద్ర గ్రంథాలయం, విద్యార్థుల తరగతి గదులతో సైన్స్, ఇంజనీరింగ్ భవనాలు, కన్వెన్షన్ సెంటర్,విద్యార్థుల హాస్టల్స్, హెల్త్ సెంటర్,క్రీడా ప్రాంగణం, రోడ్లు ఇవన్నీ భౌతికమైన సౌకర్యాలు.

12 బి స్టేటస్,ఏ.ఐ.సి.టి.ఇ, ఐ.ఎస్.ఓ గుర్తింపు పత్రాలు,న్యాక్ గ్రేడింగ్, పర్యావరణ ప్రాంగణం,సదస్సులు,ప్రాజెక్టులు, గోదావరి జిల్లాల కళాశాలలకు మార్గదర్శకాలు... ఇలా ఇదంతా విద్యాపరమైన అభివృద్ధి.

న్యాక్ గుర్తింపు పొందిన కారణంగా రాబోయే రోజుల్లోమరిన్ని మౌలిక వసతుల్ని, నిధుల్ని, అవకాశాల్ని విశ్వవిద్యాలయం చేజిక్కించుకుంటుంది. బ్రహ్మాండమైన విజయాల్లో బ్రహ్మాండమైన మౌనం కూడా ఉంటుంది.వ్యక్తి అయినా,వ్యవస్థ అయినా పడిన ఇబ్బందుల్లో నుంచి, కష్టాల్లోంచి నేర్చుకున్న పాఠమే 'మౌనం'! మనం గెలిచే వరకు మనకథగానీ, మన ప్రస్తావన కానీ ఎవరికి అవసరం ఉండదు. విజయాన్ని సొంతం చేసుకున్న తర్వాతే అసలు కథ మొదలౌతుంది.ప్రతి విజేత ఒక గ్రామ దేవత. ప్రతి వ్యవస్థ మౌనంగా వందలాది మందికి నీడనిచ్చి, వేలాది మందికి దారి చూపుతుంది. ఆ మౌనాన్ని, ఆ విజయాల్ని సమాజం గుర్తిస్తుంది, తోడ్పడుతుంది.

పదిహేడేళ్ల విశ్వవిద్యాలయ అభివృద్ధి క్రమంలో ఎన్నో బాలారిష్టాలు.ఎన్నో ఆటుపోట్లు.తట్టుకుని నిలబడి ఎదగటమే విజయం.

ఆంధ్ర మహాభారతాన్ని తెలుగు భాషకు, సాహిత్యానికి, తెలుగువారికి అందించిన నన్నయభట్టారకుని పేరుమీదుగా ఏర్పడిన విశ్వవిద్యాలయమిది. ఏదైనా తట్టుకుని నిలబడటానికి ప్రేరణగా నిలిచిన తూర్పు చాళుక్య ప్రభువు రాజరాజనరేంద్రుడు వెన్నుదన్ను. వెయ్యేళ్ల క్రితం ఈ నేలపై గౌతమీ తీరం సాక్షిగా వారి వైభవం తెలుగు వారికి పరిచయమే. వారిరువురికి ధ్యాస, విశ్వవిద్యాలయం కోసం కృషిచేసిన మహనీయుల శ్వాస అండదండగా వెలుగుబంద గడ్డపై విశ్వవిద్యాలయం నిరంతరం విద్యా పరీమళాల్ని వెదజల్లుతూ వెలుగొందుతూనే ఉంటుంది.

ఆ నన్నయ వెలుగులో అధికారుల కృషి, సిబ్బంది సేవలు, వేల మంది విద్యార్థుల జీవితాలు దేదీప్యమానం కావాలన్నదే అందరి ఆకాంక్ష!! విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు!!

# ఉన్నత్ భారత్ అభియాన్‌తో గ్రామీణాభివృద్ధి

**13.04.23 (మీడియాసెల్)**

ఉన్నత్ భారత్ అభియాన్ జ్ఞాన సంస్థలను ప్రభావితం చేయడం ద్వారా గ్రామీణ అభివృద్ధిని సాధించవచ్చునని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.సురష్ వర్మ అన్నారు. గురువారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఉన్నత్ భారత్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ పథకం పై అవగాహన వర్క్ షాప్ ను నిర్వహించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.సురేష్ వర్మ, నోడల్ ఆఫీసర్ ఆచార్య జి.నాగరాజు, రీజినల్ కోఆర్డినేటర్ డా.బి.పావని హాజరై జ్యోతిప్రజ్వలన చేసి, గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నత్ భారత్ అభియాన్ యొక్క లక్ష్యాలు మరియు సేంద్రీయ వ్యవసాయం గురించి తెలుసుకోవడానికి ఈ సదస్సును ఏర్పాటు చేసామన్నారు. ఉపాధ్యాయ విద్యా సంస్థగా మన దేశం యొక్క స్థిరమైన అభివృద్ధి కోసం గ్రామీణాభివృద్ధిలో మన విద్యార్థులను భాగస్వామ్యం చేయడం మా బాధ్యత అని గుర్తుచేసారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ యొక్క ప్రాంతీయ సమన్వయ సంస్థగా పని చేస్తుందని తెలియజేసారు. కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మరియు రూరల్ డెవలప్‌మెంట్, సేంద్రీయ వ్యవసాయాలపై ప్రతీ ఒక్కరు దృష్టి సారించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.సురేష్ వర్మ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉన్నత్ భారత్ అభియాన్ యొక్క సంభావితీకరణ గ్రామీణాభివృద్ధి మరియు తగిన సాంకేతికత రంగంలో సుదీర్ఘకాలం పాటు పనిచేస్తున్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) ఢిల్లీకి చెందిన అంకితభావంతో కూడిన ఫ్యాకల్టీ సభ్యుల బృందం చొరవతో ప్రారంభమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో భాగంగా విద్యాసంస్థల పరిధిలో ఐదు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సూచించి దానికి తగిన సహకారాన్ని అందిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాల అనుబంధ విద్యా కళాశాలలను ఆయన అభినందించారు. నోడల్ ఆఫీసర్ ఆచార్య జి.నాగరాజు, రీజినల్ కోఆర్డినేటర్ డా.బి.పావని మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఉన్నత్ అభియాన్ ద్వారా సాధ్యమవుతుందని తెలియజేసారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని వాటిని సుస్థిరమైన అభివృద్ధి దిశగా నడిపించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్స్ ఆర్.నాగేంద్రబాబు ఆదిత్య డిగ్రీ కాలేజ్, భీమవరం, కొల్లి సనత్ కుమార్, జూనియర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సేంద్రీయ వ్యవసాయం, గ్రామాల అభివృద్ధి, ఉన్నత్ భారత్ అభియాన్ ద్వారా సహకారం వంటి విషయాలను తెలియజేసారు. అనంతరం అతిథులను సన్మానించి, హాజరైన వారికి సర్టిఫికెట్టులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.కె.సుబ్బారావు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఆర్.సాంబశివరావు, డా.ఎన్.సుజాత, డా.ఎం.గోపాలకృష్ణ, డా.జి.ఎలీషాబాబు, డా.జె.రాజమణి, డా.వరహాలుదొర తదితరులు పాల్గొన్నారు.


గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం


# నన్నయలో జ్యోతిరావు పూలే జయంతి



**13.04.23 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసారని తెలిపారు. వ్యక్తిగత జీవితాలను సమాజం కోసం త్యాగం చేసి నలుగురికి ఉపయోగపడే విధంగా మంచి పనులు చేసిన ప్రతి ఒక్కరూ మహనీయులుగా కీర్తించబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి ఆచార్య ఎస్. టేకి, ప్రిన్సిపాల్ డా. కె. సుబ్బారావు, సిఈ ఎస్ లింగారెడ్డి, ఎఫ్.ఓ. కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు డా. ఎం గోపాలకృష్ణ, డా. కె.బాలసత్యనారాయణ, వెబ్ మాస్టర్ ఎమ్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మంచిమాట



మిమ్మల్ని బలహీనపరిచే ప్రతి ఆలోచన, పలుకు మాత్రమే ఈ లోకంలో ఉన్న కీడు అని గ్రహించండి. మనిషిని బలహీనపరచే, మనిషికి భయాన్ని కలిగించే దానిని మాత్రమే చెడుగా భావించి తిరస్కరించండి

*Know that every thought and word that weakens you in this world is the only evil that exists. Whatever makes men weak and fear is the only evil that should be shunned.*

– స్వామి వివేకానంద

# నన్నయ సిబ్బందికి క్రీడాపోటీలు



ఈ నెల 22న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారు. వీసీ ఆచార్య జి.వి.ఆర్. ప్రసాదరాజు క్యారంబోర్డ్ ఆడి పోటీలను ప్రారంభించి వివరాలను తెలియజేసారు. నన్నయ అవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లలో పని చేసే అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. యూనివర్సిటీలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. పురుషులకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, 800 మీటర్ల వాక్, షాట్ పుట్, క్యారెంబోర్డ్ వంటి పోటీలు మహిళలకు 400 మీటర్ల వాకింక్, క్యారెంబోర్డ్, త్రోబాల్, బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, షాట్ పుట్ వంటి పోటీలు జరుగుతాయని చెప్పారు. అసక్తి గల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అంతా ఈ పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి డా.పి.విజయనిర్మల, డా.కె.సుబ్బారావు, డీన్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సు కోఆర్డినేటర్ డా.కె.బాలసత్యనారాయణ, కోచ్ వి.సాల్మన్ దేవానంద్, డా.ఫణీంద్ర, డా.సుబ్రహ్మణ్యం, డా.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ క్యాంపస్‌లో పూలే జయంతి



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ కాకినాడ నందు మహాత్మ జ్యోతిరావు పూలే 196 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం కమల కుమారి గారు మాట్లాడుతూ "జ్యోతిరావు పూలే మహిళోద్ధరణకు ఎంతో కృషి చేశారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని, సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే విశేష కృషి చేశారని తెలిపారు. డా. ఎం పోచయ్య మాట్లాడుతూ పూలే రచించిన బ్రాహ్మణంచే కసబ్,మానవ్ మహమ్మంద్, గులాంగిరి వంటి రచనలు ప్రసిద్ధి చెందాయి అన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హారిక , వరప్రసాద్, అనిలంబిక, నాని బాబు, అప్పారావు, మనోజ్, హేమలత, రజిత తదితర బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు.

# గూడెం క్యాంపస్‌లో అంబేద్కర్ జయంతి



**14.04.23 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ లో అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీరమేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.




# కాకినాడ క్యాంపస్‌లో అంబేద్కర్ జయంతి

**14.04.23 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు భారత రాజ్యాంగ రచయిత భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు క్యాంపస్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ డా.ఎం.కమల కుమారి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలో అత్యంత ప్రభావితం చూపే వ్యక్తులలో మొదటిగా చెప్పుకునే పేరు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికో మతానికో ప్రాంతానికో కాకుండా అన్ని జాతులకు సంబంధించి ఒక మంచి మార్గ నిర్దేశకత్వాన్ని భారత రాజ్యాంగం పుస్తకం రూపంలో అందించి దిక్సూచిగా నిలిచారని చెప్పారు. సెమినార్ హాల్లో అంబేద్కర్ కి సంబంధించిన ముఖ్యమైన విషయాలపై ప్రిన్సిపల్ డా. ఎం. కమలకుమారి స్వయంగా తయారు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అంబేద్కర్ జీవితం సంబంధించిన ముఖ్య ఘట్టాలను అలాగే ఆయన్ని ప్రభావితం చేసిన వ్యక్తులు మరియు ఆయన సమాజానికి అందించిన సిద్ధాంతాలను దృశ్యమాలిక ద్వారా విసదీకరించారు. ఈ కార్యక్రమంలో డా.ఎం. పోచయ్య, డా.గోపి, డా. శ్రీరామరాజు డా.మధు కుమార్, రాధా మాధవి, మనోజ్, డా. విజయశ్రీ, హేమలత, అనిలాంబిక, డా.రజిత తదితర బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని పూలమాలలతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఘన నివాళి అర్పించారు







# ఏప్రిల్ 22 విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం

## అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి క్రీడా పోటీలు










ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in